

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 253 | శనివారం 30 మే 2026 | పేజీలు 8 | వెల : 05


## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని ఓటు బ్యాంకుగా కాదు



- విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది'
- మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదన్న మంత్రి
- మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించిన అనిత

హైదరాబాద్

ఎన్డీఏ కూటమి మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదని వ్యాఖ్యానించారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఎంతోసెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా మంత్రి అభివర్ణించారు. ఎన్టీఆర్ మహిళలకు ఆత్మగౌరవాన్ని కల్పించారని మంత్రి అనిత గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు మహిళలకు ఆర్థిక గౌరవం కల్పించారని కొనియాడారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసిందని వివరించారు. ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీని అనుసరించాలని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా హితవు పలికారు. "కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

- చైనా విమర్శలకు భారత్ కౌంటర్
- క్వాడ్ కూటమి ఇండో పసిఫిక్‌లోని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న భారత్
- ఏ దేశానికి వ్యతిరేకంగా కాదని వెల్లడి
- క్వాడ్ కూటమిపై చైనా విమర్శలను తిప్పికొట్టిన ఇండియా
- ఇండో పసిఫిక్ ప్రజల ప్రయోజనాల కోసం క్వాడ్

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు

# త్వరితగతిన చేపట్టాలి



- సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన సీఎం
- 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు
- కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించిన చంద్రబాబు

హైదరాబాద్

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదే విధంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. మొత్తం 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్ జరగాలని చంద్రబాబు సూచించారు. - మిగతా3లో



## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

- ఇకపై ఎవరైనా రూ.1100 టికెట్ తీసుకుంటేనే ఎంట్రీ!
- కేదార్‌నాథ్‌లో ఇకపై రూ.1100 టికెట్
- వీఐపీ సంస్కృతికి చెక్ పెట్టేలా ఆలయ కమిటీ కీలక నిర్ణయం

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు

# ముహూర్తం ఫిక్స్

- జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది.
- ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం.
- సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- తొలి విడతలో కేటాయించిన ఇళ్లల్లో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోగా..
- జూన్ 1న గృహప్రవేశాలు చేయనున్నారు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రోజున ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం కొరారి గ్రామంలో రెండో విడత ఇళ్లను మంజూరు చేయనున్నారు. సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చాలామంది పేదలు రెండో విడత ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుండటంతో ఫుల్ ఖుషీ - మిగతా3లో



## హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు

# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం పైలట్ ప్రాజెక్టు కింద 12వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి
- ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్

సొంతింటిలో నివసించాలనేది అనేక మంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని - మిగతా3లో



## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప, విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

- సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోని వైనం
- దీనిపై మండిపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## దేశంలో నైరుతి రుతుపవనాలు

- ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలు: ఐఎండీ
- ఈశాన్య ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు
- మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండొచ్చని అంచనా



## సెక్యులర్ ఓటు బ్యాంకును

# తొలగించే కుట్ర



- పీసీసీ చీఫ్ ఆరోపణ
- గాంధీభవన్‌లో సర్‌పై అవగాహన తరగతులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ
- కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై నాయకులకు అవగాహన
- బీజేపీపై విమర్శలు చేసిన పీసీసీ చీఫ్

హైదరాబాద్

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాలు, అడ్వైజరీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి - మిగతా3లో

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'



- హైకోర్టుల్లో విచారణల జాప్యంపై సుప్రీం
- బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశం
- బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలన్న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం

# హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

నగరంలో నివసించే పేదల ఇళ్ల నిర్మాణానికి మరో కొత్త పనికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధి (క్యూర్)లో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్? ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఐజీ, ఎల్?ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్? బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లక్ష ఫ్లాట్లను నిర్మించనుంది. దీనిలో భాగంగా పైలట్? ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎల్?ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్?, రూ. 5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో వీటిని నిర్మించనున్నారు. వివరాల్లోకి వెళితే

### కోర్ పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో హౌసింగ్ బోర్డు అఫర్డబుల్ ఫ్లాట్లు నిర్మించనుంది. కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి, తదితర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన విధంగా ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనుంది. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్లను నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అల్పాదాయ వర్గాలకు 70 వేలు, మధ్యతరగతి ప్రజలకు 30 వేల ఫ్లాట్లు నిర్మిస్తారు.

### హౌసింగ్ బోర్డు సొంత నిధులతో నిర్మాణం

పైలట్ ప్రాజెక్టులో భాగంగా 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనుంది. ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు సొంత నిధులతోనే ఈ ప్రాజెక్టులు చేపట్టనుంది. ఎల్ఐజీ యూనిట్లలో భూమిని లబ్ధిదారులకు ఉచితంగా కేటాయిస్తారు. నిర్మాణ ఖర్చులో రూ. 5 లక్షల సబ్సిడీ ఇస్తారు.

### ప్రాజెక్టు వివరాలు త్వరలో

హౌసింగ్ కమిషనర్, క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఎంపిక చేసి టైటిల్ వివాదాలు, ఈసీ, రోడ్డ సదుపాయం వంటివి ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వే, నోటిఫికేషన్ల జారీ, విధివిధానాల ఖరారు వంటి అధికారాలను హౌసింగ్ బోర్డు వీసీకి ప్రభుత్వం అప్పగించింది. డబల్ బెడ్ రూం ఇళ్ల జీవోకు అనుగుణంగా టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ చేపట్టవచ్చని తెలిపింది. ఇటీవల మంత్రివర్గం తీర్మానం మేరకు గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టుల పూర్తి వివరాలను హౌసింగ్ బోర్డు త్వరలో ప్రకటించనుంది.

### తొలివిడతలో 1.32 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

అయితే ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై పలు వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో తొలివిడలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. వాటిని ఇప్పటి వరకు సుమారు 1.32 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాని తెలిపారు. జూన్? నెల పూర్తయ్యేనాటికి ఇంకో 72 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. రెండో విడత ఇళ్ల పథకాన్ని జూన్ 1న ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించనున్నారు. పైగా ఈ రెండో విడతో మరి కొన్ని అవకాశం కల్పించనున్నారు. ఒక్కొక్క నియోజక వర్గానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయాలనే ఇటీవల కేబినెట్? సమావేశంలో నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వనున్నారు.కల్పించనున్నారు. ఒక్కొక్క నియోజక వర్గానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయాలనే ఇటీవల కేబినెట్? సమావేశంలో నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న

# ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

### గ్రీన్ ఎనర్జీ కారిడార్‌పై సీఎం సమీక్ష:

రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబు విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్?ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్?కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు.

### డేటా సెంటర్లకు ఉపయోగం

అంతేకాకుండా గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్?ను సరఫరా చేసేందుకు ఈ నెట్?వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌలిక సదుపాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ అమలులో 4వ స్థానంలో ఏపీ: పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్ అనుసరిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు.

నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్: ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రవాహ్ సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

### ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు

ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు ఏపీలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. డబ్ల్యూఈఎఫ్ సభ్యులతో సీఎం భేటీ: వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృంద సభ్యులు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీ4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో-వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై సీ4ఐఆర్ అధ్యయనం చేయనుంది. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సీ4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. అంతేకాకుండా రిజల్ట్ ఓరియేం టేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్ కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. అంతేకాకుండా రిజల్ట్ ఓరియేం టేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్ కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో గనులశాఖ అక్రమాలు

## రూ.2,407 కోట్ల ఒప్పందాలకు లెక్కలు చెప్పాలని ఈడీ నోటీసులు

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో గనుల శాఖలో జరిగిన అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఒక సంచలన ప్రకటన విడుదల చేసింది. గనుల శాఖ మాజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రైవేట్ కంపెనీలతో చేతులు కలిపి నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని ఈడీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన 3 ప్రముఖ కాంట్రాక్ట్ కంపెనీలు, వాటి నిర్వాహకుల ఇళ్లలో ఈ నెల 27న దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించినట్లు ఈడీ అధికారికంగా ప్రకటించింది. ఇసుక టెండర్ల కేటాయింపు ప్రక్రియలోనే నాటి అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారని, కొన్ని నిర్దేశిత కంపెనీలకు మాత్రమే లబ్ధి చేకూర్చేలా గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించారని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

ఈ ఇసుక స్కామ్‌లో భారీ ఎత్తున నిధుల మళ్లింపు జరిగిందనే పక్కా సమాచారంతో, మనీలాండరింగ్ నిరోధక చట్టం (గ్రామీూా) కింద ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్, జయపుర, కోయంబత్తూర్ వంటి ప్రముఖ నగరాల్లోని మొత్తం 8 కీలక ప్రాంతాలలో ఏకకాలంలో ఈ దాడులు జరిగాయి. ఇసుక తవ్వకాల కాంట్రాక్టులు దక్కించుకున్న ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీసీకేసీ ప్రాజెక్ట్స్, టర్న్‌కీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీల ప్రధాన కార్యాలయాలతో పాటు, వాటితో సంబంధం ఉన్న వ్యాపారవేత్తలు బోయినపల్లి శ్రీనివాసరావు, అశోక్ కుమార్, అలాగే గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి నివాసాల్లో ఈ తనిఖీలు సుదీర్ఘంగా కొనసాగాయి.

భారీ ఎత్తున నగదు, సంపద స్వాధీనం: ఈ సుదీర్ఘ సోదాల్లో ఈడీ అధికారులు భారీ ఎత్తున నగదు, విలువైన సంపదను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో రూ.1.53 కోట్ల లెక్కల్లో లేని నగదుతో పాటు, సుమారు రూ.1.30 కోట్ల విలువైన వెండి బిస్కెట్లు, అధికారులు జప్తు చేశారు. వీటితో పాటు 1,800 డాలర్ల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు స్థిర, చరాస్తుల కీలక భూ పత్రాలు, బినామీ ఆస్తుల డాక్యుమెంట్లు,




కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లను ఈడీ సీజ్ చేసింది. పర్యావరణ నిబంధనలను, సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు) ఆదేశాలను బేఖాతరు చేస్తూ, నదీ పరివాహక ప్రాంతాల్లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ లోతుగా ఇసుకను తవ్వేసి తరలించారని ఈడీ నిర్ధారించింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ తవ్వకాలకు సంబంధించి సదరు కాంట్రాక్ట్ కంపెనీలకు గతంలో మైనింగ్ శాఖ జారీ చేసిన రూ.2,407 కోట్ల ఒప్పందాల ఉల్లంఘన డిమాండ్ నోటీసులపై పూర్తిస్థాయిలో లెక్కలు చెప్పాలంటూ ఈడీ అధికారులు నిందితులకు నోటీసులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ూజదీ) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ (ఖీ×=) ఆధారంగా తాము ఈ మనీలాండరింగ్ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది.ఎఫ్ఐఆర్ (ఖీ×=) ఆధారంగా తాము ఈ మనీలాండరింగ్ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది.

## సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారితో అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు నియోజకవర్గ బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ చేపట్టారు.

### సర్‌పై సమాలోచన కోసమే సమావేశం

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని.. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ టార్గెట్ చేసిందని.. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సర్‌పై సమాలోచన కోసమే సమావేశం ఏర్పాటు చేశాం. సంఘటన సృజన్ అభియాన్‌లో భాగంగా నూతన డీసీసీల ఎంపిక జరిగింది. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోంది. బంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ లక్ష్యం."

### ప్రభుత్వమే మారిపోయిన పరిస్థితి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్?ఐఆర్ పేరిట సెక్యులర్? ఓట్లను తొలగించే ప్రక్రియ చాలా పకడ్బందీగా చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్? ఆరోపించారు?.బంగాల్?లో సుమారు 93 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. అయితే అప్పీల్? చేసుకొనేందుకు కేవలం 30 లక్షల మందికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. సుమారు 62 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలని ఆరోపించారు. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు.

### నాయకులకు ప్రత్యేక శిక్షణ

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో రేవంత్? రెడ్డి నేతృత్వంలోని పార్టీ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్లకు కాపాడుకొనేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు పూర్తి అవగాహన ఉన్న వారిని నియమించినట్లు తెలిపారు. నేతలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్..

-మొదటిపేజీ తరువాయి

అవుతున్నారు. తొలి విడతలో మొత్తం 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిల్లో ఇప్పటికే లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా.. వీరికి రూ.6,500 కోట్లు చెల్లించారు. తొలి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తొలి విడతలో పూర్తయిన లక్ష ఇళ్లకు జూన్ 1,2వ తేదీల్లో గృహప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక తొలి విడతలో మంజూరు చేసిన వాటిల్లో మరో 2 లక్షల ఇళ్ల నిర్మాణం కూడా తుది దశకు చేరుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జూన్ 1వ తేదీన కొౌరి గ్రామంలో 28 మంది కొలాం ఆదివాసీలు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్లకు రేవంత్ గృహప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొననున్నారు.

### ప్రతీ ఒక్కరికీ రూ.5 లక్షలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. విడతల వారీగా వీటిని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యే కొద్ది దశలవారీగా వీటిని అందిస్తోంది. అయితే 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. అనంతరమే నిజమైన లబ్దిదారులకు ఇళ్లను కేటాయిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లను మంజూరు చేస్తున్నారు. ఇక జీపీఎస్, ఏఐ టెక్నాలజీతో ఉపయోగించుకుంటూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులపై 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు..

## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని ఓటు బ్యాంకుగా కాదు

-మొదటిపేజీ తరువాయి

మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిది. ప్రతీ



తెలుగుదేశం కార్యకర్త ఎంతో సెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా భావించవచ్చు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసింది" -వంగలపూడి అనిత, హోంశాఖ మంత్రి రాష్ట్ర పురోగతిలో ఇదో ముందడుగన్న ఎమ్మెల్యే శ్రావణి: మహానాడు వేదిక ద్వారా 33 శాతం మహిళా బిల్లు రిజర్వేషన్ తీర్మానించినందుకు అనంతపురం జిల్లా మహిళల తరపున సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్?లకుసింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ మహిళా నాయకురాళ్లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహిళ లోకానికి పెద్ద పీట వేస్తోందనటానికి మరో నిదర్శనం అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తిలో సగభాగం మహిళలకు కేటాయించేలా తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఇవాళ రాష్ట్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఉండాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్? 33 శాతం రిజర్వేషన్ బిల్లును తీర్మానించడం హర్షించదగ్గ విషయమన్నారు.

ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో డిజిటలైజేషన్ అభివృద్ధి కోసం మహానాడు నిర్వహించటం ఎంతో గర్వించదగ్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి కొనియాడారు. దేశంలోనే రాష్ట్ర పురోగతి, అనేక అభివృద్ధి అంశాలపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే శ్రావణి పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రశ్నించినందుకు మహిళలని చూడకుండా అనేక విధాలుగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఎన్నో చూసామన్నారు. ఈనాడు మహిళల అభివృద్ధి కోసం ఈ రిజర్వేషన్ కల్పించటాన్ని అనంతపురం జిల్లా మహిళల తరపున స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేశ్?కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నామన్నారు.

### టీడీపీ హయాంలోనే గుర్తింప

తెలుగుదేశం మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కింద రాజకీయ పదవులు కేటాయిస్తామని చేసిన తీర్మానం పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో తెలుగు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు సమావేశమై ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలను పంచారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని మహిళాసమాజమంతా నినాదాలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే గుర్తింపు వచ్చిందని మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు సమావేశమై ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలను పంచారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని మహిళాసమాజమంతా నినాదాలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే గుర్తింపు వచ్చిందని మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు.

# అక్రమ గ్రావెల్ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**- పోలీసులకు వినతి పత్రం అందజేసిన టిడిపి నేతలు**






వేంపల్లె కదిలించే వార్త మే 29

వేంపల్లెలోని గుట్టలో నుండి తవ్వకాలు చేసి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ రవాణాపై రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ వర్గీయులైన టిడిపి నేత ఎస్పీ జయచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం వేంపల్లెలో పోలీసు స్టేషన్ లో ఎస్ఐ తిరుపాల్ నాయక్ కు, పులివెందులలోని డిఎస్పీ మురళి నాయక్ లకు టిడిపి నేతలు ఎస్పీ సాయి కృష్ణారెడ్డి, జయశంకర్ రెడ్డిలు గ్రావెల్ తవ్వకాలపై వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా టిడిపి నేత, మాజీ దేవస్థానం ఛైర్మన్ జయచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లి ప్రాంతంలో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలను టిడిపి నేతలైన రామమునిరెడ్డి, వీరబద్ర, మహమ్మద్, వేమ కుమార్, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు చేస్తున్నట్లు తెలిపారు. గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతున్న విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పుటికీ నామా మాత్రంగా తనిఖీలు చేసి మౌనంగా ఉన్నట్లు చెప్పారు. మళ్లీ యథావిధిగా యధేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు జరిపి అక్రమంగా రవాణా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వేంపల్లె పరిధిలోని రాజీవ్ నగర్ కాలని, ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ పి-1 ప్రాంతాన్ని తాము ప్రభుత్వ అనుమతులతో చట్టబద్ధంగా లీజుకు తీసుకున్నట్లు చెప్పారు. అయితే అదే పరిసర ప్రాంతంలో, ఫైర్ స్టేషన్ వెనుక భాగంలో, కుప్పలపల్లెకు వెళ్లే రహదారి వైపు నుంచి కొంతమంది వ్యక్తులు పట్ట పగలే అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేసి రవాణా చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రావెల్ అక్రమ కార్యకలాపాల వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, చట్టబద్ధంగా అనుమతులు తీసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారికి కూడా అన్యాయం జరుగుతున్నట్లు చెప్పారు. ఈ గ్రావెల్ అక్రమ కార్యకలాపాల వెనుక సంబంధిత విఆర్ఓ శివారెడ్డి సహకారం ఉన్నట్లు తెలిపారు. ఎన్నో సార్లు అధికారులకు పిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తున్నట్లు తెలిపారు. లీజ్ పత్రాలతో పాటు ఇతర రికార్డులను పూర్తిగా పరిశీలించి అక్రమంగా చేస్తున్న గ్రావెల్ తవ్వకాలను నిలిపి వేయాలని కోరారు. అలాగే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వేంపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాలగంగాధర్ రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 29

వేంపల్లె మండల నూతన వ్యవసాయ శాఖ అధికారిగా బాలగంగాధర్ రెడ్డి పులివెందుల ఏడీఏ ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఏవోను వేంపల్లె మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ముందున్న ఏఓ శివశంకర్ రెడ్డిని సన్మానించి ఘనంగా విడ్కోలు పలికారు. మైదుకూరు నుండి వేంపల్లెకు బాలగంగాధర్ రెడ్డి,వేంపల్లె నుండి మైదుకూరుకు శివశంకర్ రెడ్డి బదిలీ అయ్యారని ఏడీఏ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నూతన ఏఓగా బాధ్యతలు స్వీకరించిన బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అభివృద్ధి పథకాలు రైతులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే వేంపల్లె మండల ఎరువులు మరియు పురుగుల మందుల దుకాణదార యజమానులు స్టాక్ రిజిస్టర్లు,రికార్డుల నిర్వహణ సక్రమంగా అమలు చేస్తూ సహకరించాలని తెలిపారు. ముందున్న ఏవో శివశంకర్ రెడ్డి వేంపల్లెలో విధులు నిర్వర్తించిన ఒక సంవత్సర కాలంలో సహకరించిన దుకాణదారులకు,రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మండల ఏవో ఓబులేసు,చక్రాయపేట మండల ఏవో చంద్రశేఖర్ రెడ్డి, వేంపల్లె మండల ఏఈఓ మల్లికార్జున,వేంపల్లె అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యలకు స్మశాన వాటిక కోసం స్థలం పరిశీలన.



వేంపల్లె కదిలించే వార్త మే 29

వేంపల్లెలోని ఆర్యవైశ్యులకు సంబంధించిన సశ్మాన వాటిక కొరకు పాపాగ్నినది సమీపంలో స్థలం పరిశీలించినట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. మహానాడులో టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి ఆర్యవైశ్యలు అందరూ కలిసి సశ్మాన వాటిక కోసం స్థలం కేటాయించాలని కోరారు. వేంపల్లెలోని గవి మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఆర్యవైశ్యలకు చెందిన సశ్మాన వాటిక రోడ్డు వెడల్పులో పోయిందని కాబట్టి ఆర్యవైశ్యలకు స్మశాన వాటిక స్థలం లేదని బిటెక్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. దీంతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డికి స్థలం పరిశీలన చేయాలని బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశించడం జరిగింది. దీంతో బిటెక్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్యవైశ్యలతో కలిసి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పాపాగ్ని నదిలోని హిందు సశ్మాన వాటిక సమీపంలో ఉన్న 50 సెంట్లు భూమిని పరిశీలించారు. ఆర్యవైశ్యల కొరిక మేరకు హిందు సశ్మాన వాటికకు ఎలాంటి సంబంధం లేకుండా ఉన్న స్థలాన్ని చూసినట్లు కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన ద్వారా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు. గవి మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఆర్యవైశ్యలకు చెందిన స్మశాన వాటికలో రోడ్డు మార్గం వేయడం వలన ఆర్యవైశ్యులకు సశ్మాన వాటిక స్థలం లేకుండా పోయిందని ఆర్యవైశ్యలు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి తెలియ జేశారని తెలిపారు. పాపాగ్నినదిలో ఉన్న బ్రిడ్జి వద్ద ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేని స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. బిటెక్ ఆదేశాలు ఇచ్చిన వెంటనే మండల కన్వీనర్ రామమునిరెడ్డి స్థలాన్ని పరిశీలించేందుకు చర్యలు తీసుకొన్నందుకు ఆర్యవైశ్యలు అందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో ఆర్యవైశ్యలు దొంతు సుబ్బారావు, శేఖర్ తో పాటు పలువురు ఆర్యవైశ్యలు ప్రాల్గోన్నారు.

# కరుణించి కాపాడమ్మా చౌడమ్మ తల్లి.



పులివెందుల కదిలించే వార్త మే 29 పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోబిడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన అధిక జ్యేష్ఠ మాసము మొదటి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుంద న్నారు. ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు, పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మ వారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము. కష్టాలలో ఉన్నపుడు అమ్మను స్మరించిన కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము. ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# తెలుగు భాష విషయంలో టిడిపి,వైకాపా దొందూ దొందే.

**- జగన్, చంద్రబాబు ఇద్దరూ తెలుగు భాష విధ్వంసకులే.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 29

తెలుగు భాషను నాశనం చేయడంలో టిడిపి,వైకాపా పార్టీలు దొందూ దొందే అని, అటు జగన్,ఇటు చంద్రబాబు ఇద్దరు కూడా తెలుగు భాష విధ్వంసకులేనని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల వరకు తెలుగు భాష ప్రపంచంలో ఎక్కువమంది మాట్లాడే భాషల్లో ఐదవ స్థానంలో ఉండేదని,ప్రస్తుతం ఏడవ స్థాయికి దిగజారిందని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 2500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష తెలుగు భాష అన్నారు. తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అనే ఒక విదేశీయుడైన నికోలాస్ కాంటి ప్రస్తుతించాడు. తెలుగు భాషను సుందర తెలుంగు అని ప్రఖ్యాత తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి కీర్తించాడు. దేశభాషలందు తెలుగు లెస్స అనే సాహితీ సమరాంగన సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలు ప్రశంసించాడు . తెలుగు భాష మధురమైన భాష. తెలుగు భాషా వైభవాన్ని,ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయడానికి స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన కృషి మరువలేనిది. తెలుగు భాష,సాహిత్యం,లలిత కళలు,జానపద విజ్ఞానములో పరిశోధనలు, ప్రత్యేక కోర్సుల కోసం 1985లో స్వర్గీయ ఎన్టీఆర్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. అధికార భాషగా తెలుగును ఎన్టీఆర్ సమర్థవంతంగా అమలు చేశారు. హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై తెలుగు భాష,సాహిత్యం,సాంస్కృతిక రంగాలకు విశేష సేవలందించిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ తన జీవితాంతం తెలుగు భాషాభివృద్ధి కోసం మనసా, వాచా, కర్మణా త్రికరణ శుద్ధిగా కృషి చేశారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాష రోజు రోజుకు తన ప్రతిష్టను,విశిష్టతను కోల్పోతూ ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేసింది, ఇది ఒక చారిత్రాత్మక తప్పిదం. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆ జీవోను కొనసాగిస్తూ ఉండడం మరో చారిత్రిక తప్పిదం. ఈ జీవో కారణంగా 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 95 శాతం మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాశారు. మిగతా ఐదు శాతం లో తమిళ్, కన్నడ, ఒరియా, ఉర్దూ సంస్కృతం, తెలుగు మాధ్యమ విద్యార్థులు ఉన్నారు. దీనిని బట్టి ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాష దుస్థితి స్పష్టమవుతుంది. ఇది ఇలాగే కొనసాగితే అచిర కాలములో ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాష చదివే వారు ఉండరు, రాసే వారు ఉండరు, మాట్లాడే వారు ఉండరు. తెలుగు భాష కాలగర్భంలో కలిసిపోతుంది. తెలుగు జాతి అంతరించిపోతుంది. స్వర్గీయ ఎన్టీఆర్ పట్ల,తెలుగు భాష పట్ల,తెలుగుజాతి పట్ల చంద్రబాబు ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం, అభిమానం ఉన్నా జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దు చేయాలి. పాఠశాల విద్యలో లేదా కనీసం ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో,ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యా ప్రవేశాలలో, ఉద్యోగాలలో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టిన చరిత్ర జగన్ కుటుంబానిది

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త మే 29

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబం తమ స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టేసిందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ నుండి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.?ఈ సందర్భంగా రాష్ట్రంలో నిరుద్యోగం,యువత ఎదుర్కొంటున్న సమస్యలు మరియు గత ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగాల భర్తీని పూర్తిగా పక్కనబెట్టి, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను వంచించారని మండిపడ్డారు.సరైన ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలోని యువత తీవ్ర నిరాశలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను కేవలం ఓటు బ్యాంక్గా వాడుకోవడమే తప్ప, వారి అభివృద్ధికి జగన్ కుటుంబం చేసిందేమీ లేదని వారి చరిత్ర అంతా యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని విమర్శించారు.ప్రస్తుత తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందని, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి, పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉందనే నమ్మకాన్ని వ్యక్తపరిచారు."రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న ప్రస్తుత దుస్థితికి జగన్ మోహన్ రెడ్డి వైఖరే కారణం అని ఉపాధి లేక వలసలు పోతున్న యువతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు.

# కనంపల్లెలో 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమము

**- సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య**





పులివెందుల రురల్ కదిలించే వార్త మే 29 పులివెందుల మండల పరిధి లోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కనంపల్లె గ్రామంలో శుక్రవారం నాడు 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, వర్షాకాలం మరియు శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రమాదకర జ్వరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరాలు వాడాలి అని సూచించారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన చర్యలు:అవగాహన ర్యాలీ: గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బ్యానర్లతో ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి నిల్వల తనిఖీ: ఇళ్లలోని ఎయిర్ కూలర్లు, సిమెంట్ తొట్లు, పాత డ్రమ్ములు మరియు కుండలలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, వాటిని శుభ్రం చేయించారు. యాంటీ లార్వా ఆపరేషన్: గ్రామంలో నిల్వ ఉన్న మురుగునీటి గుంతలలో దోమల నివారణకు గానూ ఆబెట్ పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు గోపాల్ నాయక్, లక్ష్మి భార్గవి, ఆశా కార్యకర్త అంజనమ్మ మరియు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు వెంకన్న ఆలయంలో పౌర్ణమి విశేష పూజలు




పులివెందుల కదిలించే వార్త మే 29 పులివెందుల పట్టణ పరిధిలోని నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానంలో శనివారం విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్రిక భాగంగా వారు తెలియజేస్తూపులివెందుల శ్రీవారి భక్తులకు తెలియ చేయడం ఏమనగా 30.5.26 శనివారం పౌర్ణమి పురస్కరించుకొని రాత్రి 8.30 గంటల కు స్వామివారి ఏకాంత సేవనేతిదీపాలంకారములతో అత్యంత శోభాయ మానంగా స్వామివారి పూజలు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తుల స్వామివారిని దర్శించుకుని ఏకాంత సేవ,ప్రసాదము (పాలు. పండ్లు .క్షీరాన్నము.) స్వీకరించవలెను. ఆలయ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# రైతుల సంక్షేమానికి పాటుపడండి.

**- భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.**



వేంపల్లె కదిలించే వార్త మే 29 రైతుల సంక్షేమానికి పాటుపడాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వేంపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన వ్యవసాయ శాఖ అధికారి బాలగంగాధర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు రైతులకు అందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పంటల సాగులో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. సకాలంలో రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు అందేలా చూడాలని ఆయనను కోరినట్లు చెప్పారు. దేశానికి రైతుల వెన్నెముకలని వారికి తలలో నాలుకలా మీరు, మీ సిబ్బంది పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, మునగల రాము గండి దేవస్థానం పాలకమండలి సభ్యులు గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన రైతులకు మొండిచెయ్యి,నకిలీ రైతులకు డ్రిప్పులు

**- తొండూరులో డ్రిప్ ఏజెంట్ల దందా।**

**- బోరు లేకున్నా ఉన్నట్టు సృష్టించి బ్లాక్‌లో అమ్మకాలు।**

**- చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**

తొండూరు కదిలించే వార్త మే 29

తొండూరు మండలంలో డ్రిప్ ఇరిగేషన్ ఏజెంట్లు నిజమైన రైతులకు డ్రిప్పులు ఇవ్వకుండా నకిలీ రైతుల పేరుతో మంజూరు చేయించి బ్లాక్‌లో అమ్మేస్తున్నారని పలువురు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు లేని చోట కూడా బోరు ఉన్నట్టు నకిలీ పత్రాలు సృష్టించి డ్రిప్ పరికరాలను మంజూరు చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సబ్సిడీపై వచ్చిన ఈ డ్రిప్ సెట్లను నిజమైన రైతులకు ఇవ్వకుండా బయట మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. "మేము ఆఫీసుల చుట్టూ తిరిగినా డ్రిప్ రావడం లేదు. కానీ బోర్లు లేనోళ్లకు,వ్యవసాయం చేయనోళ్లకు మాత్రం టక్కున మంజూరు అవుతున్నాయి. ఇదంతా ఏజెంట్లు,మకొందరు అధికారుల కుమ్మక్కుతోనే జరుగుతోంది" అని బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి డ్రిప్ ఏజెంట్లపై,అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన నిజమైన రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

## రైతులకు అండగా ఉన్న అధికారి బదీలీ కావడం బాధకరం



వేంపల్లె కదిలించే వార్త మే 29

రైతులకు అండగా ఉండి సకాలంలో ఎరువులు, యూరియాను అందిస్తున్న అధికారి బదీలీ కావడం చాలా బాధకరమని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఇడుపులపాయి మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి శంకరయ్యలు పేర్కొన్నారు. వేంపల్లె నుండి మైదుకూరుకు బదీలీపై వెళుతున్న మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ రెడ్డిని శుక్రవారం మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ రెడ్డి, గంగధర్ లు కలిసి శాలువతో సత్కరించారు. పాపాఘ్ని నది పరివాహక ప్రాంతంలో వరి పంట సాగు చేసే రైతులు అందరికి యూరియాను సకాలంలో అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేశారని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలోనే ఎప్పుడు కూడ వరి నాట్లు వేసే రైతులకు జిలగలు ఇచ్చే వారు కాదని అయితే ఎఓగా శివశంకర్ రెడ్డి వచ్చిన తర్వాత జిలగలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కూడ జిలగలు ఇవ్వడంతో వరి పంట సాగు చేసే రైతులు పోలాల్లో జిలుగు వేసి పంటలను దున్నుతున్నట్లు తెలిపారు. ఇలాంటి అధికారులు ఉండడం వలన రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. 11 నెలల్లోనే బదీలీ కావడం జరిగిందని తెలిపారు. వరి పంట సాగు చేసిన రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా వరి ధ్యానం విక్రయాలు చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో రైతులు అందరూ సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈయన హయాంలో ఎరువులు, పురుగు మందులు, యూరియా రైతులకు ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచినట్లు కొనియాడారు. రైతులకు అందుబాటులో ఉండి పంటలు దిగుబడి పెంచేందుకు రైతులకు సహకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# మహనీయులను స్మరించండి

**- మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకండి**

**- పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త మే 29

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావును స్మరించుకోవాల్సిన ఎంతైనా ఉన్నదని అదే విధంగానే కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించకుండా విధిగా అమలు చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి కలదని పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని తెదేపా శ్రేణులు హైబ్రిడ్ మహానాడు పేరుతో కార్యక్రమాలు నిర్వహించి మహనీయుని స్మరించుకోవడం మంచి పరిణామమేనని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం దేనికో వారికే తెలియాలని ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేసారని, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని, జాబ్ క్యాలెండర్ విడుదల, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారని, 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు 1500 ఇస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి అమలు కాలేదని, చిన్న చిన్న కారణాలతో తల్లికి వందనం పథకాన్ని ప్రజలకు దూరం చేస్తున్నారని, హామీలను మరిచే చరిత్రను చంద్రబాబు నాయుడు పునరావృతం చేస్తున్నారని, మహానాడు పేరుతో భారీ వేదికలు వర్చువల్ సమావేశాలు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యలు మరియు ఎన్నికల హామీలు అభివృద్ధి అంశాలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ఆర్భాటాలు మాని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర అభివృద్ధి మరియు సంపద సృష్టిపై దృష్టి సారించాలని గంగాధర్ రెడ్డి హితువు పలికారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ రిలీజ్

**- వైయస్సార్ సిపి ఇంచార్జ్ నరేన్ రామాంజులరెడ్డి.**




కమలాపురం కదిలించే వార్త (మే 29)

కమలాపురం నగర పంచాయతీలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ను వైయస్సార్ సిపి ఇంచార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి. ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టిడిపి మహానాడు వల్ల రాష్ట్ర ప్రజలకు గాని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు గాని ఒరిగిందేమీ లేదనిమహానాడు గురించి ఒక ముక్కలో చెప్పాలంటే ఆత్మస్తుతి పరిణిందకే సరిపోతుందన్నారు. అంతేకాకుండాఏమి చేశామనేది చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితి.ఏమి చేయాలో క్లారిటీ లేని దుస్థితి కూటమి ప్రభుత్వం ది మహానాడు రెండు రోజుల్లో 20% ఆత్మ స్తుతికి, 89% ప్రతిపక్ష పార్టీల పైన నిందలతో సరిపోయిందని మహానాడులో ప్రధాన అంశం మహిళా అని అన్నారు.ఎలక్షన్ హామీలలో జగన్ కన్నా ఎక్కువ ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పి ఏమీ చేయలేదన్నారు. యువతకు పెద్దపీట అన్నారు ఎటువంటి ప్రకటన లేదు . మహానాడులో వైయస్సార్ పార్టీ పైన చేసిన తీవ్ర ఆరోపణలను ఖండిస్తున్నామన్నారువైసీపీ ది గొడ్డలి పార్టీ అని టిడిపి ఆధారాలు లేని ఆరోపణలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అది పెద్ద కుటుంబం.ఆ కుటుంబంలో మంచి జరుగుతే వారి కష్టార్జితం అనడం కిడు జరుగుతే సూత్రధారి జగనేనని అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.జగన్ ఎదుర్కోలేక ఆడిందల రాజకీయం చేస్తున్న చంద్రబాబు లోకేష్. చంద్రబాబు జీవితమంతా మరొకరిపై నిందెలు వేయడమే. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ పై వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు. మొన్నటి వరకు నరేంద్ర మోడీపై విమర్శలు. మొదట్లో పవన్ కళ్యాణ్ ను కూడా వదలని చంద్రబాబు.జగన్ ను ఎదుర్కొనే ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలు చంద్రబాబు ,లోకేష్ చేస్తున్నారు.ఆంధ్ర ప్రజలు కూటమి ప్రభుత్వ చిల్లర రాజకీయాలు గమనిస్తున్నాయి. పార్టీలో ఎవరు తప్పు చేస్తే వారిని నిందించాలి తప్ప జగనే సూత్రధారి అనడం అవివేకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఉత్తమ రెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ లు మారుజోల్ల శ్రీనివాస్ రెడ్డి, సాదిక్, ఎర్రగుడిపాడు చెన్నకేశవరెడ్డి, తురకపల్లె రాజశేఖర్ రెడ్డి,గంగాధర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పండుగ హైబ్రిడ్ మహానాడు విజయవంతం

**- కనీవినీ ఎరుగని రీతిలో మహానాడుకు హాజరైన కార్యకర్తలు**

**- మహానాడు ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**



పులివెందుల కదిలించే వార్త మే 29

రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో రంగ రంగ వైభవంగా రెండు రోజులపాటు తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం కొనసాగిందని, మహానాడు విజయవంతానికి కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు ప్రధాన కారణమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవిపేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మహానాడు వేదికపై నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ లు చేసిన ప్రసంగం టిడిపి క్యాడర్ కు ప్రజాసేవకోసం మార్గదర్శకంగా నిలిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులపాటు అత్యంత ఘనంగా జరిగిన మహానాడు కార్యక్రమం ప్రశాంతంగా, క్రమశిక్షణతో కొనసాగిందన్నారు. స్త్రీ శక్తి, కార్య కర్తలే అధినేత అనే నినాదాలు ప్రస్ఫుటించేలా మహానాడు జరిగిందన్నారు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమన్నారు. మహానాడు హైబ్రిడ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు నేతలు హాజరయ్యారన్నారు.మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,875 డిజిటల్ క్లస్టర్ల ద్వారా సుమారు 24.5 లక్షల మంది కార్యకర్తలు, నాయకులు ఈ పండుగలో ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారన్నారు. భౌగోళిక సరిహద్దులను చెరిపివేస్తూ సాగిన ఈ ప్రయోగం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. సాధారణంగా ఒక బహిరంగ సభను భారీ స్థాయిలో నిర్వహిస్తే ట్రాన్స్పోర్ట్, భోజనాలు, ఇతర సౌకర్యాల కోసం కోట్ల రూపాయల ఖర్చు అవుతుందన్నారు. ముఖ్యంగా ఇంధన ధరల పెరుగుదల, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులతో చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం ఒక మాస్టర్ స్ట్రోక్ ' అని చెప్పాలన్నారు. ఖర్చును గణనీయంగా తగ్గించడమే కాకుండా, కార్యకర్తలకు వారి సొంత నియోజకవర్గాల్లోనే పండుగ వాతావరణం కల్పించడంలో ఈ విధానం విజయవంతం అయిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అత్యంత భారీ విజయాన్ని చేకూర్చేందుకు ఈ హైబ్రిడ్ మహానాడు ఉపయోగపడుతుందనిఅన్నారు.ఇలాంటి వినూత్న ఆలోచనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లే నిదర్శనమని కొనియాడారు.పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో ఉండడమే అసలు విజయమని తెలిపారు.ఈ రెండు రోజులపాటు మహానాడుని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ యంత్రాంగానికి ఈ సందర్భంగా పులివెందల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం హర్షించదగ్గ విషయం

**- లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం**





పులివెందుల కదిలించే వార్త మే 29

పులివెందుల పట్టణంలోని టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి తూ గుట్ల మధుసూదన్ రెడ్డి నివాసంలో శుక్రవారం మహిళలకు 33 శాతం 2029లో రాష్ట్రంలో కచ్చితంగా కల్పిస్తామని మంత్రి లోకేష్ చెప్పడంతో ఈ సందర్భంగా మధు నివాసంలో 150 మంది మహిళలు మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ మహిళలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు 33 శాతం బిల్లును ఆమోదించకపోయినప్పటికీ. కానీ మహానాడులో మంత్రి నారా లోకేష్ 2029లో కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని చెప్పడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసారని అన్నారు .అంతే కాకుండా రాష్ట్ర హోం శాఖ మంత్రిని మహిళలను నియమించడంతోనే ఆయన మహిళల పట్ల ఎంతో గౌరవం ఉందని ఉందో తెలుస్తుందని అన్నారు. అనంతరం తుగుట్ల మధు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి లోకేష్ చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, ఏదైనా ఆయన హామీ ఇస్తే కచ్చితంగా నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సరోజమ్మ, తూగుట్ల గీతా కుమారి, తూగుట్ల కరుణ, లీల, సావిత్రి, లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్లు బోడబండ్ల పద్మావతి, షహీదా, సిద్దయ్య, బాబా, తదితరులు ఉన్నారు.

# పట్టపగలే అంబకపల్లెలో మహిళ మెడలోని బంగారం అపహరణ



లింగాల క్రైమ్ కదిలించే వార్త మే 29

లింగాల మండలంలోని అంబకపల్లె గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటన స్థానికులను భయాం దోళనకు గురిచేసింది. అంగడి వద్ద కొనుగోలు కోసం వచ్చినట్టుగా నటించిన ఇద్దరు దుండగులు మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించి క్షణాల్లో పరారయ్యారు. వివరాల్లోకి వెళితే అంబకపల్లిగ్రామానికి చెందిన సరళ దేవి పులివెందుల -- ముదిగుబ్బ ప్రధాన రహదారి పక్కన కిరాణా దుకాణం నిర్వహిస్తోంది. మధ్యాహ్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దుకాణం వద్ద ఆగి సరుకుల గురించి అడుగుతూ కొంతసేపు మాట్లాడారు.అనంతరం చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించుకున్న దుండగులు ఒక్కసారిగా సరళ దేవి మెడలోని 35 గ్రాముల బంగారు పుస్తెల తాడును లాక్కొని వేగంగా బైక్‌పై పరారయ్యారు. బాధితురాలు కేకలు వేయగా స్థానికులు బయటకు వచ్చేసరికి నిందితులు దూరంగా వెళ్లిపోయారు. ఇప్పుడు ఉన్న రేటు ప్రకారం ఐదు లక్షల పైన విలువ చేస్తుంది.ఘటనపై సమాచారం అందుకున్న లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రధాన రహదారిలోని సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.ప్రధాన రహదారి పక్కనే, అదీ పట్టపగలే ఈ ఘటన జరగడం గ్రామస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం.

**- సీఐ.నరసింహులు**



వేంపల్లె కదిలించే వార్త మే 29

మండలంలోని మహిళల భద్రత పై రాజీవ్ నగర్ కాలనీలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు ఎక్కడ.

**--ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్..**

**--ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో నిరసన**




కడప/తిరుపతి మే 29 కదిలించే వార్త

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని. జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని స్థానిక ఎం ఆర్ పల్లి సర్కిల్ సమీపంలో శుక్రవారం నాడు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపార కేంద్రంగా మారుస్తూ ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తున్నారని స్థానికంగా ఉన్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. కొన్ని నారాయణ. చైతన్య. భాష్యం.కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అయితే ఇప్పటికే అడ్మిషన్స్ ఫీజులు పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్నారు. పాఠ్యపుస్తకాలు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులు రక్త మాంసాలు పీల్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, ఇంటర్నేషనల్, ఏసి క్యాంపస్ రకరకాల పేర్లతో మైమరిపిస్తు న్నారన్నారు. కావున విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించే విధంగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు కిరణ్ కుమార్, సందీప్, భాష, ఇస్మాయిల్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి.

**- ఇచ్చిన హామీలను మరిచిపోయి సంబరాలు చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం!**

**- ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రాజేష్**




కడప మే 29 కదిలించే వార్త

విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చి, ఇచ్చిన హామీలను మరిచిపోయి సంబరాలు చేసుకోవడం సరికాదని విద్యాశాఖ మంత్రి లోకేష్ పై ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎన్ రాజేష్ మండిపడ్డారు. శుక్రవారం కడప నగరంలోని స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలోనీ ఏఐఎస్ఎఫ్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నగర కార్యదర్శిఎన్.రాజేష్ మాట్లాడుతూఇవాళ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరం గడుస్తున్నప్పటికీ విద్యార్థుల జీవితాలు అంధకారంలోనే ఉన్నాయే తప్పక ఏం మార్పు లేదు, పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా విడుదల చేయలేదు కానీ ఏదో సాధించిన విధంగా వారు చేసిన చిన్న చిన్న మార్పులను చూపిస్తూ సంబరాలు చేసుకుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ , విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్నారే తప్పక ప్రభుత్వ విద్యాసంస్థలు ఏమైపోయినా గానీ వారికి సంబంధం లేదు, ప్రస్తుత రోజుల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు విద్య అందనంత దూరమవుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాను వ్యాపారంగా మారుస్తున్నారు. విపరీతమైన ఫీజుల దోపిడీని ప్రభుత్వం తక్షణమే అరికట్టాలి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నారు. పుస్తకాలు, యూనిఫారాలు, బెల్టులు, చివరకు ఐడీ కార్డుల పేరుతో కూడా విపరీతంగా దోచుకుంటున్నారు, మరోపక్క ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని తన సొంత నియోజకవర్గమైనటువంటి మంగళగిరిలోని యువగారం పాదయాత్రలో విద్యార్థులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే నేటికి రెండున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇంతవరకు జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ పైన మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనారిటీ సంక్షేమ వస్తే గృహాలు సిద్ధలా వ్యవస్థలోకి చేరాయి విద్యార్థులు చదువుకుంటున్న సందర్భంలో పైన గోడలకు ఉన్నటువంటి పెచ్చులు ఊడి విద్యార్థుల తలలు పడేటువంటి పరిస్థితి .ఈ జిల్లాలో చాలా పాఠశాలల్లో వస్తి గృహాలలో కనబడతా ఉంది వాటి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ అభివృద్ధి చేయాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థలు అకాడమిక్ ఇయర్ స్టార్ట్ కానప్పటికీ నీట్, జెఈఈ మెయిన్స్,కోచింగ్ పేరుట పాఠంశాలు బోధిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు అకిరానందన్, షామంత్, నగరఉపాధ్యక్షులు, నికిత, మల్లికార్జున లోకాభిరం తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్ వై) ఉద్యోగుల కోసం కడప ఈపీఎఫ్ఓ సన్నాహాలు.

**- అడిషనల్ సెంట్రల్ పిఎఫ్ కమిషనర్ ఆనంద్ ప్రభు**



కడప మే 29 కదిలించే వార్త

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ, ప్రాంతీయ కార్యాలయం, కడపలో కేంద్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎంవీబీఆర్ వై) ఉద్యోగుల సన్నాహాలు గురించి వివరాలు చేసిన వెల్లిరులు సమావేశం లో ఈ పథకం యొక్క పురోగతి ని పరిశీలించడానికి ఎంప్లాయిస్ జోన్ కార్యాలయాలు, విజయవాడ అడిషనల్ సెంట్రల్ పి.ఎఫ్ కమిషనర్ ఆనంద ప్రభు, కడప రీజనల్ పి. ఎఫ్ కమిషనర్ -- × ఎన్. రవితేజ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎంవీబీవైఆర్) పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కడప రీజనల్ పి. ఎఫ్ కమిషనర్ -- × శ్రీ ఎన్. రవితేజ కుమార్ రెడ్డి గారు తెలిపారు. ఈ పథకం ప్రారంభోత్సవ తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామన్నారు.ఢిల్లీలో ప్రధానమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించనున్నందున, కడప ఈపీఎఫ్ఓ పరిధిలోని కడప పట్టణం, శ్రీశైలం కూడ ప్రాంతాధికారులు, యజమానులు, కార్మికులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పథకం ముఖ్యాంశాలు:బడ్జెట్: 1 లక్ష కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో 2025లో ఈ పథకం ప్రారంభమైంది.ఉద్యోగుల కోసం (పార్ట్-ఏ): కొత్తగా చేరి, మొదటి ఉద్యోగం పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం 15,000 వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. కడప పరిధిలోనే ఇప్పటికి 6,000 మందికి పైగా దీనిద్వారా లబ్ధి పొందారు.యజమానుల కోసం (పార్ట్-బి): అదనంగా ఉద్యోగాలు కల్పించే సంస్థలకు కేంద్ర ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తుంది. (ఉద్యోగ రంగానికి 4 ఏళ్లు, ఇతర రంగాలకు 2 ఏళ్ల పాటు ఇది వర్తిస్తుంది).అదనంగా లేక్ డాలా నుండి యజమానులు, ఉద్యోగులు ఇంకా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చు. ఈపీఎఫ్ఓ పరిధిలోని యజమానులందరూ వెంటనే 'పార్ట్-బి' కింద రిజిస్టర్ అవ్వాలని, కొత్త ఉద్యోగుల వివరాలను అప్‌డేట్ చేసి, బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేయాలని కమిషనర్ కోరారు.

# షామీరయా మసీదు ప్రాంతంలోని బుగ్గవంక వంతెన పనులను వేగవంతం చేయాలి

**- ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**- బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్**



కడప మే 29 కదిలించే వార్త

కడప నగరంలోని షామీర?యా మసీదు ప్రాంతంలో బుగ్గవంకపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులను వెంటనే వేగవంతం చేయడంతో పాటు, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.గత ఆరు నెలలుగా వంతెన నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కడప అసెంబ్లీ కాంగ్రెస్ సమన్వయకర్త శ్రీ బండి జకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.ఇటీవల వంతెన పిల్లర్ గుంతల్లో ప్రమాదవశాత్తు ఓ బాలుడు మునిగి మృతి చెందిన ఘటన అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ ప్రాంతంలో సరైన భద్రతా చర్యలు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, గుంతలను రక్షణ కంచెలతో మూసివేయకపోవడం వంటి నిర్లక్ష్యాల వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా పనులను నిర్లక్ష్యంగా వదిలేయడం తగదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ కమాల్ బాషా, హమీద్, జహూర్, రఫీఖ్ ఖాన్ (ఎన్ఆర్ఐ) వన్నూరు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యకిరణాల తేజస్సులో భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

**- సూర్యప్రభ వాహనంపై దివ్య మంగళ విహారం**

**- రాత్రి చంద్రప్రభ వాహనసేవ 30న రథోత్సవం**





తిరుపతి కదిలించే వార్త 29 మే

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సూర్యభగవానుని తేజస్సును ప్రతిబింబించే ఈ వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు స్వామివారు తిరుమల నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, కేరళ కళాకారుల డ్రమ్స్, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవిందనామస్మరణతో వీధులను మార్మోగించారు.సూర్యుడు తేజోమయుడు, సకలరోగ నివారకుడు, జగత్తుకు చైతన్యప్రదాతగా పురాణాలు వర్ణిస్తున్నాయి. వర్షాలు, పంటలు, ఓషధులు, జీవజాలం అన్నీ సూర్యుని కరుణాకటాక్షంతోనే అభివృద్ధి చెందుతాయని వేదాలు తెలియజేస్తున్నాయి. అటువంటి సూర్యతేజస్సు స్వరూపుడైన శ్రీమన్నారాయణుడు సూర్యప్రభ వాహనంపై దర్శనమివ్వడం విశేష ఆధ్యాత్మిక సందేశాన్ని అందించింది.అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ రకాల పండ్ల రసాలతో స్వామివారికి అభిషేకం చేశారు.సాయంత్రం 5.30 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరుగనుంది. అనంతరం స్వామివారు కల్యాణకట్ట మండపానికి వేంచేసి, అక్కడ తేరుచూపు అనంతరం తిరిగి వాహనమండపానికి చేరుకుంటారు.రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.మే 30న రథోత్సవం శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవోపేతమైన రథోత్సవం మే 30వ తేదీ శనివారం ఉదయం 5.40 గంటలకు ఘనంగా నిర్వహించనున్నారు.ఈ వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈఓ శ్రీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీ శ్రీనివాస రావు, సూపరింటెండెంట్లు శ్రీ చిరంజీవి, శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనుంజయ, శ్రీ రంజిత్, తదితర అధికారులు, ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

**- సీఐ టి.నరసింహులు**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 29

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సీఐ నరసింహులు తన సిబ్బందితో కలిసి బిరాల మిట్ట, గండి రోడ్డు, డిగ్రీ కళాశాల ఏరియా, పాత గండి రోడ్డు, పలు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి, జూదం, తదితర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేంపల్లె పట్టణ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ టి.నరసింహులు సూచించారు.

# రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించండి. కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి.




తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 29 మే తిరుపతి నగరంలో రోడ్లపైన, కూడళ్ళలో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ప్రగతి నగర్, ఉపాధ్యాయ నగర్, తిమ్మినాయుడుపాలెం, ఎన్జీవోస్ కాలనీ, జూ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. నగరంలోని రోడ్లపక్కన, కాలువల్లో, కూడళ్ళలో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. కాలువల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఇంజినీరింగ్ అధికారులు జేసిబి ల ద్వారా చెత్త, మట్టి ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. శ్రీవారి సన్నిధి దగ్గర రోడ్డు పై పొంగుతున్న మురుగునీటిని చూసి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. పార్కుల్లో ఎక్కడ చెత్త వేయకూడదని, పార్క్ చుట్టూ ఉన్న చెత్తను, రోడ్డు ఇరువైపుల ఉన్న కలుపు మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయ నగర్ పెద్ద డ్రైనేజ్ కాలువలో చెత్త తొలగించి, తిరిగి ఎవ్వరూ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 29 మే

తిరుపతిలో మహిళ సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధనకు కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు. 39వ డివిజన్ లోని చెన్నారెడ్డి కాలనీలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా స్వశక్తి భవనాన్ని, 40,41 వార్డులో సుమారు 18 లక్షలతో నిర్మించిన మస్టర్ రూమ్ ను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎఫ్.ఏ.సి శారదాదేవి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు మెప్మా ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. మహిళా స్వశక్తి భవనాల ద్వారా డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి మహిళా సాధికారత కల్పనకు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని ఆయన చెప్పారు.ఇంటికొక మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేసే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతి రోజు నగరాన్ని ఎంతో సుందరంగా ఉంచేందుకు కష్టిస్తున్న పారిశుధ్య కార్మికులు సేదతీరేందుకు మస్టర్ గది ఏర్పాటు చేశామని తెలిపారు. వారికి సంబందించిన పనిముట్లు ఉంచుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీకి ఔషధాలు విరాళం హైదరాబాద్ కు చెందిన ఇందు డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ తలశిల వేంకటేశ్వరరావు



తిరుమల కదిలించే వార్త 29 మే తిరుమలలో శుక్రవారం తిరుపతిలోని టీటీడీ సెంట్రల్ ఆసుపత్రికి రూ.7.50 లక్షల విలువైన ఔషధాలను విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తరఫున టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ నన్నపనేని సదాశివరావు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు విరాళాన్ని అందజేశారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం

**- స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్ , టీమ్ ఒ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన**

**- క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలు కట్టడి చేయడమే ప్రభుత్వం, పోలీసుశాఖల లక్ష్యం**

**- మహిళలు, చిన్నారుల భద్రత బలోపేతం కోసం జిల్లాలోలి ఆపరేషన్ దండాయన ప్రారంభం**

**-- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**






అనంతపురం జిల్లా తాడిపత్రి క్రైమ్, కదిలించే వార్త, మే 29 :

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఘాూ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని బొజ్జయ్య ఫంక్షన్ హాలులో శుక్రవారం మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య ఉద్దేశం :మహిళలల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం. అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు : రక్షణ వ్యవస్థలు :' స్త్రీరక్ష పోర్టల్ ', ' శక్తి యాప్ ఒ టీమ్ ' సేవలు మరియు పోలీస్ స్టేషన్లలో లభించే అత్యవసర సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. నేరాలపై అప్రమత్తత :గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

### సాంకేతిక భద్రత :

అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని... బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని సూచించారు.

### చట్టపరమైన హక్కులు:

POCSO చట్టం, మహిళల ఆస్తి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.

మహిళలకు పోలీస్ శాఖ సూచనలు :

సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలి

ప్రయాణాల్లో మరియు కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలి

వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి

తమ హక్కులను తెలుసుకుని సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

అత్యవసర సహాయం కోసం :

డయల్ 100 / 112

సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో తాడిపత్రి సబ్ డివిజన్ ాూూ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి ఘాూ, తాడిపత్రి రూరల్ Ci S. శివ గంగాధర్ రెడ్డి, తాడిపత్రి టౌన్ Ci P. ఆరోహణరావు, పెద్దవడుగూరు సర్కిల్ జఱ దీ. రామసుబ్బయ్య, యాడికి జఱ శ్రీనివాసులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు భూమా రాగిణి, అడ్వకేట్ మరియు లయన్స్ క్లబ్ మెంబర్ జ్యోతి, అడ్వకేట్ ఫరీదా, అడ్వకేట్ నబీన, తాడిపత్రి రూరల్ Si ధరణి బాబు, తాడిపత్రి టౌన్ ాఱ లు గౌస్ భాష, దయాకర్, పెద్దపప్పూరు ాఱ చంద్ర శేఖర్ రెడ్డి మరియు సుమారు 800 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**-ఎగువపల్లి నుంచి తన స్వగ్రామం వెంకటాపురం వరకు బస్సులో వచ్చిన సునీత**

**- స్త్రీ శక్తి పథకం పై ఆరా తీసిన ఎమ్మెల్యే సునీత**

**- మహిళల నుంచి హర్షం.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**- చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు నారా లోకేష్ ప్రకటనపై హర్షం**

**- ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అన్న ఎమ్మెల్యే సునీత**



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, మే 29 :

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. రామగిరి మండలం ఎగువపల్లిలో జరిగిన పలు కార్యక్రమాలకు ఆమె శుక్రవారం రోజు హాజరయ్యారు. అనంతరం ఆమె తిరుగు ప్రయాణంలో తన స్వగ్రామం వెంకటాపురంకు ఆర్టీసీ బస్సులో వచ్చారు. మహిళలతో కలిసి ఆమె ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ బస్సుల్లో ఉచిత ప్రయాణం పై హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎక్కడికైనా వెళ్లాలంటే ప్రయాణ ఖర్చులకు భయపడేవారమని...చాలాసార్లు ప్రయాణాలు రద్దు కూడా చేసుకున్నట్లు తెలిపారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి తాము ఎక్కడికి వెళ్లాలన్నా... ఉచితంగానే ప్రయాణం చేస్తున్నామని అన్నారు. అయితే బస్సు సౌకర్యాలు మరికొంత పెంచాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినట్లు చెప్పారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా కోట్ల సంఖ్యలో ప్రయాణాలు జరిగినట్లు చెప్పారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా చట్టసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారన్నారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా పని చేస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

# మహిళలు, బాలికల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత ... " ఆపరేషన్ దండాయన"తో నేరగాళ్లపై ఉక్కుపాదం

**- అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 29 :ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు మరియు బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారిపై జరుగుతున్న నేరాల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఘాూ తెలిపారు. రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఘాూ ఆదేశాల మేరకు, మహిళా ఒ శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి రాజకుమారి, ఘాూ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" (ాజూవవఎ ఉతీఱaశ్రీ వీశీఅఱ్‌శీతీఱఅస్త్ర) విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహ హింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా మరియు నేరాల నియంత్రణకు శాఖ కార్యక్రమాల్లో భాగంగా " ఆపరేషన్ దండాయన " ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. మహిళలపై జరిగే నేరాలకు (Zero Tolerance Policy) సత్వర విచారణ, నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం, నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు అందరు పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయాలని, సంచలన కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు విధించాలని ఆదేశించారు. బాధిత మహిళలకు కౌన్సిలింగ్, న్యాయ సహాయం అందించడంతో పాటు, పునరావృత నేరస్తులు, అనుమానితులపై ాూూ -- సెక్యూర్ ఆంధ్ర సిస్టమ్ ద్వారా నిఘా ఉంచాలని చెప్పారన్నారు. దీర్ఘకాల పెండింగ్ కేసులను పునఃసమీక్షించి ప్రాధాన్యతగా చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రజా భాగస్వామ్యంతో "సైబర్ వాచ్" అమలు చేస్తూ, ఇంటెలిజెన్స్ ద్వారా నిఘా పెంచాలని సూచించారన్నారు. నేరాల్లో మార్పు తీసుకురావడానికి సామాజిక కార్యకర్తలతో "పరివర్తన సదస్సులు" నిర్వహించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల నమోదైన కేసుల్లో వచ్చిన తీర్పులను పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చట్టంపై భయం కలిగించాలని ఆదేశించారన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఘాూ మాట్లాడుతూ..."మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ (Zero Tolerance Policy) మరియు Conviction Based Policing విధానంతో నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు శిక్షింపబడతారన్నారు. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు ' ఆపరేషన్ దండాయన ' నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఎలాంటి నేరాన్నీ ఉపేక్షించబోమన్నారు.News Scrolling Points:' ఆపరేషన్ దండాయాన ' ప్రారంభం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఘాూ ఆధ్వర్యంలో మహిళ ఒ శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి కె. రాజకుమారి, ఘాూ పర్యవేక్షణలో ప్రారంభం. స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ : మహిళలపై నేరాల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా అమలు.60 రోజుల గడువు : మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు తప్పనిసరి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు : సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి త్వరిత శిక్షలునేరస్తులపై నిఘా : పునరావృత నేరస్తులు, అనుమానితులపై ాూూ -- సెక్యూర్ ఆంధ్ర సిస్టమ్ ద్వారా నిఘా, నిరంతర మానిటరింగ్. సాంకేతిక నిఘా : ఇంటెలిజెన్స్ మరియు "సైబర్ వాచ్" ద్వారా ప్రజల భాగస్వామ్యంతో భద్రత పర్యవేక్షణ. బాధితులకు సహాయం : ఎమోషనల్ సపోర్ట్‌తో కౌన్సిలింగ్, న్యాయ సహాయం అందించడం.జిల్లా ఎస్పీ వ్యాఖ్యలు :"మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు శిక్షింపబడతారు. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు ' ఆపరేషన్ దండాయన ' కొనసాగుతుంది."

# రుతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, మే 29 :

వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు రుతుక్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశుభ్రతపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శాఖ సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం మే నెల 28వ తేదీన ఋతుక్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం గా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు వైద్యశాఖ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో అదేవిధంగా పాఠశాలలు కళాశాలలు బాలికల రుతుక్రమం మరియు ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని అదేవిధంగా పౌష్టికాహారం వ్యక్తిగత పరిశుభ్రత విషయాలు పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా పరిశుభ్రమైన ప్యాడ్స్ వాడడం ఇన్ఫెక్షన్లను దూరం చేయడం ఋతుక్రమం గురించి మాట్లాడుకుందాం సిగ్గును దూరం చేద్దాం నెలసరి అనేది సహజం ఆరోగ్యం మరియు పవిత్రం ఇది అపవిత్రం కాదు నెలసరి పై మూఢనమ్మకాలు వద్దు సరైన అవగాహన ముఖ్యం అను మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విష్ణుమూర్తి,ఆరోగ్య విద్యా బోధన అధికారి గంగాధర్ ,ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ రజిత, టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీరాములు, సూపర్వైజర్ హేమలత, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# పైసా పేక్ తమాషా దేఖ్ అన్న చందంలో మెగా డీఎస్సీ : YSRSU

**- అంబేద్కర్ విగ్రహం వద్ద ఉరితాడులతో విద్యార్థి నాయకుల నిరసన**

**- DSC నిర్వహణ మీద సిబిఐ ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్**

**- మంత్రి నారాలోకేష్ ని మంత్రివర్గం నుంచి బర్త్ రఫ్ చేయాలి**

**- ఋజ అభ్యర్థుల్లో దగా పడిన వారికీ న్యాయం చేయాలి**

**- కూటమి ప్రభుత్వం కాదు కుట్రల ప్రభుత్వం ఇది**

అనంతపురం, కదిలించే వార్త, మే 29 :



కూటమి ప్రభుత్వం నిర్వహించిన "మెగా ఋజ" పూర్తిగా అవ్యవస్థలకు, అనుమానాలకు కేంద్రబిందువుగా మారిందని వైస్సార్సీపీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంకి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ,డీఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగిన గందరగోళం,అభ్యర్థుల నుంచి వస్తున్న ఆరోపణలు, ప్రశ్నాపత్రాల లీకేజీ అనుమానాలు,టెక్నికల్ సమస్యలు అన్నింటిపైనా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "మెగా ఋజ" పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, ఇది ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కాదు... యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న రాజకీయ నాటకమని వారు విమర్శించారు. అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉంటే ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ బర్త్ రఫ్ రాజకీయాలతో విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని వారు తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై సమాధానం చెప్పాల్సిన మంత్రి... విమర్శలు వస్తే బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ ప్రతీకారాలతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మెగా ఋజలో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర వివరణ ఇవ్వాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవీన్ రెడ్డి, విజయ్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశీరాం నాయక్, రాష్ట్ర నాయకులు సుధీర్ రెడ్డి, షెక్ష జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాయల్, మంజునాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు నిషాంత్ రెడ్డి, అశోక్,గంగ శివుడు, సాయి నితిన్, నాగరాజు గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు కైలాష్, రేవంత్ రెడ్డి,అజయ్, కాశీ మనోజ్, సాకే పురుషోత్తం నగర ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి,శివ దత్తాత్రేయ నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, రాహుల్ రెడ్డి,మనోజ్, హరీష్, చరణ్,ప్రకాష్, సాయి రెడ్డి షరీఫ్,గన, నవీన్, దినేష్, రియాజ్, సుబ్బు, తరుణ్, లోకేష్, సురేంద్ర, ప్రసాద్,అరుణ్,రఫీ, కార్తీక్ నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాప్తాడు టిడిపి శ్రేణులు ఎందులోనూ తగ్గరు

**- పార్టీ ఏ పిలుపునిచ్చినా ముందుంటారన్న పరిటాల సునీత**

**- మహానాడు కార్యక్రమంలో 5వ స్థానం రావడంపై హర్షం**

**- ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో పనిచేద్దామని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, మే 29 :

రాప్తాడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎందులోనూ తగ్గరని.. పార్టీ ఏ పిలుపునిచ్చినా ముందుంటారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంపై ఆమె రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహానాడు కార్యక్రమంలో రాష్ట్రంలోనే 5వ స్థానంలో రాప్తాడు నిలవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతి కార్యకర్తకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. వారం, పది రోజుల నుంచి క్లస్టర్ స్థాయిలో నాయకులంతా ఎంతో కష్టపడి పని చేశారన్నారు. మహానాడు కార్యక్రమానికి మై-టిడిపి యాప్ లో నమోదు కంటే ఎక్కువ మంది వచ్చారని.. కొంత సాంకేతిక సమస్య వల్ల కొందరు నమోదు చేసుకోలేకపోయారన్నారు. అందరూ నమోదు చేసి ఉంటే రాష్ట్రంలోనే అగ్రస్థానంలో రాప్తాడు ఉండేదని అన్నారు. ప్రతి ఒక్కరు ఇది తమ పండుగగా భావించి మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారని సునీత చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్నా..లేకున్నా అధిష్టానం ఏ పిలుపునిచ్చినా సరే రాప్తాడు నియోజకవర్గంలో శ్రేణులు ఇలానే స్పందిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పని చేద్దామని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని ఆమె సూచించారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710